# కెసిఆర్ కనుసన్నల్లోనే 'కాళేశ్వరం'

- ఆ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం లేదు
- 'మేడిగడ్డ' నిపుణుల కమిటీ వ్యతిరేకించింది
- అసెంబ్లీలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ
- పిసి ఘోష్ కమిషన్ నివేదికకు క్యాబినెట్ ఆమోదం
- మీడియాతో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్‌బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై పిసి ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఘోష్ సమర్పించిన నివేదికపై అధికారుల కమిటీ తయారు చేసిన సారాంశాన్ని ప్రవేశపెట్టి చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. త్వరలో అసెంబ్లీని సమావేశపరిచి పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రవేశపెట్టనున్నట్టు సిఎం తెలిపారు. ఆ సమావేశాల్లో చర్చించి అందరి అభిప్రాయాలను, సూచనలను స్వీకరించిన తర్వాతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాయని తెలిపారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో సహ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరూ నివేదికపై తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని స్పష్టం చేశారు. పీసీ ఘోష్ కమిషన్ స్వతంత్ర న్యాయ కమిషన్ అని గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ రాజకీయ కక్షపూరిత చర్యలు తీసుకోబోమని తెలిపారు. 2007-08లో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించారని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక దాన్ని మేడిగడ్డ, సుందిళ్ల వద్దకు మార్చారని తెలిపారు. ఆయన పాలనలోనే మేడిగడ్డ కుంగిపోయిందనీ, అన్నారం-సుందిళ్లకు పగుళ్లు వచ్చాయని తెలిపారు. దీనిపై వేసిన కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్‌లతో సహా ఐఎఎస్ అధికారులతో పాటు అందరిని నుంచి సమాచారం సేకరించిందని తెలిపారు. ఊరు, పేరు, అంచనాలను మార్చి అవినీతికి పాల్పడి, అక్రమాలకు పునాదులు వేసిన ప్రాజెక్టు కూలిపోయిందని విమర్శించారు.

**ఈటల చెప్పింది అవాస్తవం : డిప్యూటి సిఎం**

మాజీ మంత్రి ఈటల రాజేందర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సమిష్టి నిర్ణయమంటూ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని కమిషన్ తన నివేదికలో పేర్కొన్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆ ప్రాజెక్టు ప్రణాళిక, నిర్వహణ, అవకతవకలకు, పూర్తి చర్యలకు అప్పటి సిఎం కెసిఆర్‌దే పూర్తి బాధ్యత అని తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేకపోవడం వల్లే మేడిగడ్డకు మార్చామని కెసిఆర్ చెప్పిన దాంట్లో నిజాయితీ లేదని కూడా కమిషన్ వ్యాఖ్యానించిందని భట్టి తెలిపారు.

**అది కేసీఆర్ వ్యక్తిగత నిర్ణయం : ఉత్తమ్**

కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ మాజీ సిఎం కెసిఆరే వ్యక్తిగతంగా బాధ్యులని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అధ్యయన కమిటీ సమర్పించిన సారాంశంపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అధిక వడ్డీలతో రూ.84 వేల కోట్ల అప్పులు తెచ్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బిఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిందని చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్ 660 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తే, దానిని అధికారుల కమిటీ 25 పేజీలతో సంక్షిప్తం చేసిందని తెలిపారు. 2016లో మేడిగడ్డ వద్ద నిర్మాణానికి ఒప్పందం కుదిరిందని, 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపనం చేశారనీ, 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందనీ, ఆ కుంగుబాటుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) తనిఖీ చేసిందని తెలిపారు. ఈ తనిఖీలో మేడిగడ్డ నిర్మాణంలో ప్లానింగ్, డిజైన్‌లో లోపాలను గుర్తించిందని చెప్పారు. సుందిళ్లలోనూ ఇదే రకమైన సమస్యలున్నాయని తెలిపినట్టు వివరించారు. నీటి నిల్వకు అవకాశం లేని బ్యారేజీల్లో తమ ప్రచారం కోసం నిల్వ చేశారని ఆయన విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వ్యాఖ్యానించిందని చెప్పారు. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి చెప్పారని గుర్తుచేశారు. 70 శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్టు కేంద్రం లేఖ రాస్తే, దాన్ని కాదని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి లభ్యత లేదని తిరిగి లేఖ రాసిందని విమర్శించారు. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడిందన్నారు. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ కూడా మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దంటూ చేసిన సూచనలను కూడా పట్టించుకోలేదని తెలిపారు. ఆ కమిటీ ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించిందని పేర్కొన్నారు.

"ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీలో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను సవరించారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు మంత్రివర్గ ఆమోదం అవసరం, తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది... పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు.' అని ఉత్తమ్ వివరించారు.

'కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ లో లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలి.'అని కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసినట్టు ఉత్తమ్ తెలిపారు.

## బిసి రిజర్వేషన్ల అమలుకు నేడే ఇందిరాపార్కు వద్ద సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11.30 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ధర్నా చేయనున్నట్టు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఎస్ వీరయ్య, టి జ్యోతి పాల్గొంటారు. ఈ ధర్నాను ప్రజలంతా జయప్రదం చేయాలని కోరింది. రాష్ట్రంలో కులగణన పూర్తయ్యింది. దాని ఆధారంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందిఅసెంబ్లీలో బిల్లును ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపించింది.


**IN THE COURT OF THE HONB'LE III SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR**
**E. P. NO. 54 OF 2023**
**IN**
**CC NO.512/2019**
**Lok Adalat Award Dt.27/03/2021**
**{Passed by the Taluk Legal Service Committee, K.G.F (Before the Lok Adalath) In the matter pending before "The Court of Senior Civil Judge & Prl. JMFC At. K.G.F"}**

BETWEEN:
Mr. J. Rajendra Prasad ...Decree Holder
AND
M/s. Siddhi Vinayaka Gems and Jewelers Pvt. Ltd & Another ... Judgment Debtors

To,
Rudarangi Sangeetha Lakshmi, W/o. Sri. Srikant Rudrangi Aged about 39 years, Occ: Director R/o. Flat No. 302 and 105, Vaishanavi Pinnacle, Opp. Road No. 3, R.K. Puram, Kothapet, L.B. Nagar, Saroornagar, Hyderabad - 500 035. ... JDR NO.2

**TO WHOMSOEVER IT MAY BE CONCERN**

In the above mentioned E.P., the below mentioned property is brought for sale to realize the decree Debt of Rs.36,15,755/- (Rupees Thirty-six Lakhs Fifteen Thousand Seven Hundred and Fifty-Five only) i.e., Which Is Includes with Interest Calculated from 06/04/2019 to 4/8/25. Auction is going to be held on **19/08/2025,** at Court premises at **10.30.** A.M.,

Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SHEDULE PROPERTY BELONGING TO JDR NO.2. RUDARANGI SANGEETHA LAKSHMI, VIDE DOCUMENT NO._6702/2016, Dt.23/11/2016, REGISTERED IN THE SUB REGISTER OFFICE: SAROOR NAGAR

All the House bearing No.105, in Ground Floor of "VAISHNAVI PINNACLE", H.No.11-12-166, 167/105, having plinth area of 1547 Sq. Feet including common areas with car parking lot in Stilt Floor together undivided share of land admeasuring 64 Sq. Yards out of 1500 Sq. Yards in the premises of in H.No.11-12-166 and 11-12-167 on Plot Nos. 233, 234 and 235 in Sy.No.9/1, situated at Sriramkrishnapuram, Income Tax Colony, Saroornagar Village and Revenue Mandal, Ranga Reddy District, Under G.H.M.C, L.B.Nagar and boundaries followed by:- BOUNDARIES OF ENTIRE LAND North : PLOT NO.236 SOUTH : 40' WIDE ROAD EAST : 40' WIDE ROAD WEST : PLOT NO.229,230 AND 231 The terms and conditions of the sale may be ascertained from the bailiff of the said Court.

(BY ORDER OF THE COURT)
**M/S. UNNAM LAW FIRM**
Rep.by its Partners
**UNNAM SRAVAN KUMAR**
ADVOCATE FOR DECREE HOLDER
Office at 4th floor, Imperial Square, HUDA Techno Enclave, HiTech City, Hyderabad-81.



**IN THE COURT OF THE 3RD ADDL.DISTRICT JUDGE:KAKINADA**
**I.A. No. 1555 Of 2023**
**A.S.S.R. No. 6638 Of 2023**

Between:
**Vuppala Bala Subrahmanya Gopala Krishna** ...Petitioner/Appellant
and
**VIOM Networks Ltd & Another** ...Respondents

**1. VIOM Networks Ltd & Another** rep.by its Authorized Signatory, D.No.1-8-368 to 372, Gowra Trinity, 5th Floor, Chiran Fort Lane, Begumpet, Hyderabad-500 003.

పై నెంబరు పిటీషనులో అప్పీలు దాఖలు చేయుడంలో అయిన ఆలస్యపు రోజులు 1082 లకు గాను మీకు I.A.No. 1555/2023 మరియు A.S.S.R.No. 6638/2023లలో 1వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ **ది. 25-08-2025 నకు** వాయిదా అయి ఉన్నది. కావున 1వ రెస్పాండెంట్ అయిన మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం.10-30 ని॥లకు** హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.

**అద్దేపల్లి మురళీధర్,** అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ.
సెల్: 9849170270


## నేటినుంచి ఎప్‌సెట్ తుదివిడత కౌన్సెలింగ్

- 6, 7 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ప్రాసెసింగ్ ఫీజు చెల్లించడానికి అవకాశముందనీ, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల ఆరో తేదీన ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల ఆరు, ఏడు తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని వివరించారు. ఈనెల పదో తేదీన ఎప్‌సెట్ తుదివిడత ప్రవేశాలకు సంబంధించిన సీట్లను కేటాయిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం https:// tgeapcet. nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

# ఔషధ ఉత్పత్తిలో 40 శాతం వాటా తెలంగాణదే

- లైఫ్‌సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా హైదరాబాద్
- ఫార్మా సంస్థ లిల్లీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

ఫార్మా సంస్థ లిల్లీను ప్రారంభిస్తున్న సిఎం

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

దేశంలోని ఔషధ ఉత్పత్తుల్లో 40 శాతం వాటా తెలంగాణదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా హైదరాబాద్ మారిందని తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ లిల్లీ గచ్చిబౌలిలో నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. దీనిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈ రోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా తయారైన ఔషధాలు, టీకాలు చాలా దేశాలకు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఫార్మా కంపెనీలకు ప్రత్యేక జీనోమ్ వ్యాలీ ఇక్కడ ఉందని పేర్కొన్నారు. 2000కు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఉన్నాయన్నారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి మూడు టీకాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం గర్వకారణమన్నారు.

"మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు హైదరాబాద్ ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసిసి రాజధానిగా ఎదిగింది. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన మంత్రి శ్రీధర్ బాబు, జయేష్ రంజన్, ఇతర అధికారులందరికీ అభినందనలు. తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం." అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన లిల్లీ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్ ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషించనుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రైజింగ్ తెలంగాణ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో ఫార్మా కంపెనీలకే ప్రత్యేకమైన జీనోమ్ వ్యాలీ ఉందన్నారు. మెడ్ టెక్నాలజీకి రాష్ట్రం ప్రత్యేకమైన హబ్‌గా ఎదుగుతోందని శ్రీధర్ బాబు అన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**E.A.262/2024 in E.P. 174/2005 in O.S. 79/1975**

**Between:**
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
**And:**
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

**E.A. NOTICE IN ORDER 21.R.106 OF C.P.C**

**R-24:** Pennuru Siva Nagendramma, W/o. Late P.Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-25:** P.Sudhir, S/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-26:** P.Ram Mohan, S/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-27:** Lalitha Sree, D/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-28:** Anuradha, D/o.late Venkateswara R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.

Whereas the above decree holder has instituted the above E.A.262/24 under 0.21.R.106 of CPC to setaside the dismissal/default order dated **08-02-2019** in the above E.P.174/05. The said E.A.262/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.262/24 will be decided in your absence and disposed exparte.

**DATE OF HEARING: 20-08-2025**
**Y.SUJATHA**
**P.MURALI GOPAL**
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.



**IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**E.A.243/2024 in E.P. 174/2005 in O.S. 79/1975**

**Between:**
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
**And:**
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

**E.A. NOTICE IN SEC OF LIMITATION ACT)**

**R-24:** Pennuru Siva Nagendramma, W/o. Late P.Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-25:** P.Sudhir, S/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-26:** P.Ram Mohan, S/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-27:** Lalitha Sree, D/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-28:** Anuradha, D/o.late Venkateswara R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.

Whereas the above decree holder has instituted the above E.A.243/24 under Sec.5 of Limitation Act the condene delay of 1739 days to setaside the above E.P.174/05. The said E.A. 243/24 stand posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.243/24 will be decided in your absence and disposed exparte.

**DATE OF HEARING: 20-08-2025**
**Y.SUJATHA**
**P.MURALI GOPAL**
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.


# మినిస్టర్ బంగ్లాకు ఇందిరా భవన్‌గా నామకరణం

- హైదరాబాద్-విజయవాడ రహదారిపై డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ : మంత్రి కోమటిరెడ్డి
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళిక : గుత్తా

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఐదు బెడ్ రూములు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అధునాతన సౌకర్యాలతో నల్లగొండ పట్టణం నడిబొడ్డున నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లాకు ఇందిరా భవన్‌గా నామకరణం చేసినట్టు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డును నిర్మించనున్నట్టు చెప్పారు. నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో రూ.13 కోట్లతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. నకిరేకల్ నియోజకవర్గంలో తహసీల్దార్, ఎంపిడిఒ, పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు రూ.20 కోట్లు మంజూరు చేస్తూ క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్‌పై సంతకం పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, అది ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్లగొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. నకిరేకల్‌లో వంద పడకల ఆస్పత్రిని నవంబర్‌లో ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లేములకు నీటిని నింపినట్లే నార్కట్‌పల్లి పెద్ద చెరువును కూడా నింపి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. కట్టను పటిష్టపరచడం.. పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కోటి 20 లక్షలతో నిర్మించనున్న బ్రాహ్మణ వెల్లేముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా

**హామ్ విధానంలో బ్రిడ్జీల నిర్మాణం..**

మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు రెండు బ్రిడ్జీలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ప్రధాన రహదారి నుంచి వైటిపిఎస్‌కు వెళ్లే రహదారి నిర్మాణానికి రూ.260 కోట్లతో టెండర్లు పూర్తయ్యాయని, భూసేకరణకు సంబంధించి రూ.31 కోట్లు విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ప్రతిపాదనలతోపాటు, ఎన్‌హెచ్65ను ఎనిమిది లైన్లలో విస్తరించడానికి డిపిఆర్ సిద్ధం చేశామన్నారు.

**జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు**

నల్లగొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆస్పత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆస్పత్రులుగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. నల్లగొండలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్‌లో ఏఎంఆర్‌పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామన్నారు. రూ.వెయ్యి కోట్లతో త్వరలోనే గంధమల్ల పనులు చేపడతామన్నారు.

**మూడు సంవత్సరాల్లో ప్రాజెక్టులు పూర్తి**
**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ మూడేండ్లలో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్రపవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు హఫీస్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**E.A.263/2024 in E.P. 174/2005 in O.S. 79/1975**

**Between:**
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
**And:**
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

**E.A. NOTICE IN ORDER 22.R.9 OF C.P.C**

**R-24:** Pennuru Siva Nagendramma, W/o. Late P.Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-25:** P.Sudhir, S/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-26:** P.Ram Mohan, S/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-27:** Lalitha Sree, D/o. late Venkateswara Rao, R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.
**R-28:** Anuradha, D/o.late Venkateswara R/at.105, Bishan Appartments, Opp. SBI Srinagar Colony, Panjagutta, Hyderabad.

Whereas the above decree holder has instituted the above E.A.263/24 under 0.22.R.9 of CPC to setaside the order of abatement came into existance by 28-8-11 for non filing of application unrder O.22 R.3 CPC to add him as the 2nd DHR in the above E.P. 174/2005. The said E.A.263/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.263/24 will be decided in your absence and disposed exparte.

**DATE OF HEARING: 20-08-2025**
**Y.SUJATHA**
**P.MURALI GOPAL**
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.



**BEFORE THE HON'BLE ADDL. LXXXVII CITY CIVIL AND SESSIONS JUDGE (CCH-88) BENGALURU**
**Comm. A.A. No. 58/2025**

**IN THE MATTER OF**
**M/s. CATERPILLAR FINANCIAL SERVICES INDIA PVT. LTD.,** Ground Floor, Prestige Shantiniketan, Crescent 1, Whitefield Road Hoodi, Whitefield Bengaluru, Bengaluru Urban, Karnataka-560048. **...APPLICANT**
**AND : CRR Infra Pvt Ltd. & Ors. ...RESPONDENTS**

**Service of Court Summons to Respondent No. 1 and Respondent No. 2 and Respondent No. 3 through Paper Publication**

**1. CRR INFRA PRIVATE LTD,** 3-11-14/2/501, Sai Nivas Enclave, Gokhale Nagar, Hyderabad, Medhcal, Malkajgiri, Hyderabad, Telangana - 500013.
**2. CHALLA RAGHUPATHI REDDY,** H.No. 5-6-14/A/2, Krishnanagar, NTPC, Jyothinagar, Ramagundam, Peddapalli, Telangana - 505215.
**3. CHALLA ANITHA,** 3-11-14/2, Flat No. 501, Sai Nivas Enclve, Gokle Nagar, Ramanthapur Amberpet, Hyderabad, Andhra Pradesh - 500013.

Whereas the Applicant has filed the above Application against you to provide adequate security to the Applicant Company equivalent to an amount of **Rs. 9,06,01,171/-** so as to cover the outstanding loan amount due to the Applicant Company. Take notice that the above case is posted for your appearance **on 10.09.2025.** If you have any defence, you are required to appear before the court either in person or through advocate, duly authorised on the aforesaid date of hearing, failing which the matter will be decided on merits placing you ex-parte.

**SCHEDULE OF VEHICLE**
**A. SCHEDULE**

**EQUIPMENT :** Caterpillar 350XZ-Excavator, 350XZ-Excavator, 350-Excavator, 350-Excavator, 350-Excavator.
**MAKER'S NAME :** Caterpillar
**MODEL No. :** Caterpillar 350XZ-Excavator, 350XZ-Excavator, 350-Excavator, 350-Excavator, 350-Excavator.
**SERIAL No. :** WDP10147, WDP10148, WDP10168, WDP10172, WDP10183.

Given under my hand and seal on this 4th day of August 2025 at Bangalore.

**By order of the Court, Senior Sheristedar, Commercial Court Unit, City Civil Court, Bengaluru.**

**Advocate for Applicant :**
#117, Ashwin Arcade, 3rd Floor, Sanjay Nagar Main Road, RMV II Stage, Ashwathnagar, Bangalore, Karnataka-560094.



**మహారాజశ్రీ సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్ ) మంగళగిరి కోర్టు నందు**
**O.S.No.54/2018**

బిట్వీన్ :
బుడ్డి హరి కిరణ్ మరియు ఇతరులు ..... వాదులు
ఎదురు
బుడ్డి వేంకటేశ్వర రావు మరియు ఇతరులు ..... ప్రతివాదులు

**To,**
**D17.** Karampudi Suneetha, W/o Suresh Babu, House No.1-11-1/180/225&226, Flat No. 203, Sai Nivas Apartment, Group of Vashnavi Enclave, Kushaiguda, Hyderabad - 62.

యిందుమూలముగా మీకు తెలియుచేయునది ఏమనగా ఈ దావాలోని వాదులు, పై నం. దావాలో మిమ్ములను ప్రతివాదులుగా చూపించి తమ పరిహారము కొరకు మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిన ను మీరు తీసుకొనకపోవుట వలన పై కోర్టు వారు మీకు ఈ పేపర్ ద్వారా తెలియచేయమని ది. 28.08.2025 కు వాయిదా యిచ్చియున్నారు. కావున ఆ రోజున మీరు స్వయముగా కానీ లేదా మీ ప్లీడరు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ తరపు వాదనలు తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు పై దావాను తీర్మానించగలరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము
**వాయిదా తేది:28.08.2025**
మంగళగిరి

**పొట్లూరి శరత్ చంద్ర ప్రసాద్**
**వాదుల తరపు న్యాయవాది**


## దక్షిణ మధ్య రైల్వే ఎజిఎంగా సత్యప్రకాశ్

**హైదరాబాద్ బ్యూరో :** ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఇ) కు చెందిన సత్య ప్రకాష్ సోమవారం దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఎజిఎం)గా సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటిదాకా ఆయన దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్)గా పనిచేశారు.

## 'సంక్షేమం, నాణ్యమైన విద్యకు పెద్దపీట'

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎస్‌సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అల్గునూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ప్రతిభ కేంద్రం (సిఒఇ)లో సోమవారం స్టీలు పాత్రల్లో వంటావార్పు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో వంటకు కావాల్సిన స్టీలు పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అల్యూమినియం పాత్రల్లో ఆహారం నిల్వ ఉంచడం వల్ల కొన్ని ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయన్నారు. అందువల్ల రాష్ట్రంలోని సుమారు 700 గురుకులాల్లో స్టీలు పాత్రల్లో వంటవార్పు చేపట్టనున్నామని తెలిపారు. మొట్టమొదటిగా అల్గునూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రారంభించామన్నారు. స్టీలు పాత్రల కోసం ప్రతి పాఠశాలకూ నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి మాట్లాడుతూ.. స్టీల్ పాత్రల్లో వంటవార్పు విధానాన్ని మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. అన్ని గురుకులా లకు అవసరమైన సిబ్బందిని కేటాయిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. అల్గునూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పలు రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, పట్టుదలతో చదవాలని సూచించారు. అంతకుముందు భోజనశాల, వంట గదులు, అల్పాహారం నాణ్యతను మంత్రి స్వయంగా పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసి ఉదయం పాఠశాల అసెంబ్లీలో ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HONB'LE III SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR**
**E. P. No. 37 of 2023**
**In**
**CC No.512/2019**
**Lok Adalat Award Dt.27/03/2021**
{Passed by the Taluk Legal Service Committee, K.G.F (Before the Lok Adalath) In the matter pending before "The Court of Senior Civil Judge & Prl. JMFC At. K.G.F"}

BETWEEN:
Mr. J. Subash ...Decree Holder
AND
M/s. Siddhi Vinayaka Gems and Jewelers Pvt. Ltd & Another ... Judgment Debtors

To,
Rudarangi Sangeetha Lakshmi, W/o. Sri. Srikant Rudrangi Aged about 39 years, Occ: Director R/o. Flat No. 302 and 105, Vaishanavi Pinnacle, Opp. Road No. 3, R.K. Puram, Kothapet, L.B. Nagar, Saroornagar, Hyderabad - 500 035. ... JDR NO.2

**TO WHOMSOEVER IT MAY BE CONCERN**

In the above mentioned E.P., the below mentioned property is brought for sale to realize the decree Debt of Rs.42,98,000/- (Rupees Forty-Two Lakhs Nighty Eight Thousand only) i.e., Which Is Includes with Interest Calculated from 06/04/2019 to 4/8/25. Auction is going to be held on 19/08/2025, at Court premises at 10.30. A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SHEDULE PROPERTY BELONGING TO JDR NO.2. RUDARANGI SANGEETHA LAKSHMI, VIDE DOCUMENT NO._6702/2016, Dt.23/11/2016, REGISTERED IN THE SUB REGISTER OFFICE: SAROOR NAGAR

All the House bearing No.105, in Ground Floor of "VAISHNAVI PINNACLE", H.No.11-12-166, 167/105, having plinth area of 1547 Sq. Feet including common areas with car parking lot in Stilt Floor together undivided share of land admeasuring 64 Sq. Yards out of 1500 Sq. Yards in the premises of in H.No.11-12-166 and 11-12-167 on Plot Nos. 233, 234 and 235 in Sy. No.9/1, situated at Sriramkrishna puram, Income Tax Colony, Saroor nagar Village and Revenue Mandal, Ranga Reddy District, Under G.H.M.C, L.B.Nagar and boundaries as followed by:- BOUNDARIES OF ENTIRELAND North : PLOT NO.236 SOUTH : 40' WIDE ROAD EAST : 40' WIDE ROAD WEST : PLOT NO.229,230 AND 231

The terms and conditions of the sale may be ascertained from the bailiff of the said Court.

(BY ORDER OF THE COURT)
**M/S. UNNAM LAW FIRM**
Rep.by its Partners
**UNNAM SRAVAN KUMAR**
ADVOCATE FOR DECREE HOLDER
Office at 4th floor, Imperial Square, HUDA Techno Enclave, HiTech City, Hyderabad-81.

## ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్‌పై పోక్సో కేసు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ అశోక్‌పై పోక్సో కేసు నమోదు చేసి ఆదివారం రాత్రి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, ఈ హెడ్ మాస్టర్ తమకు వద్దంటూ పది రోజుల కిందట విద్యార్థినులు తరగతులను బహిష్కరించి రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు విద్యార్థులకు నచ్చజెప్పి తరగతులకు పంపించారు. అనంతరం అశోక్‌ను ఉన్నతాధికారులు ఆసిఫాబాద్‌కు బదిలీ చేశారు. ఈ ఘటనపై అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు విచారణ చేపట్టగా.. ఆరోపణలన్నీ వాస్తవాలని తేలడంతో అశోక్‌పై ఫోక్సోచట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అప్పుల బాధతో పురుగు మందు తాగి యువరైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన జోగులంబ గద్వాల ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... షాబాద్ గ్రామానికి చెందిన దళిత పుల్లన్న వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. అయితే, సాగులో కలిసిరాక.. అప్పులు తీరే దారిలేక ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు గమనించి గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సిగ్నేచర్ గ్లోబల్ ఎన్‌సిడిలకు కేర్ ఎప్లస్ రేటింగ్

**న్యూఢిల్లీ :** రియల్ ఎస్టేట్ కంపెనీ సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) లిమిటెడ్ తమ రూ.875 కోట్ల నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్ల (ఎన్‌సిడి) జారీకి కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ నుంచి కేర్ ఫ్లస్ రేటింగ్‌ను పొందినట్లు ఆ సంస్థ పేర్కొంది. "మా బలమైన అమ్మకాలు, సకాల డెలివరీలు ఈ రేటింగ్‌కు నిదర్శనం." అని సిగ్నేచర్ గ్లోబల్ ప్రతినిధి పేర్కొన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో బుకింగ్‌లు 42 శాతం పెరిగి రూ.10,290 కోట్లకు చేరినట్లు తెలిపింది.

## హోండా కార్స్ 'ది గ్రేట్ హోండా ఫెస్ట్'

**హైదరాబాద్ :** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎంఐఎల్) కొత్తగా 'ది గ్రేట్ హోండా ఫెస్ట్' పండుగ క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు పేర్కొంది. ఇందులో అమేజ్, సిటీ, సిటీ హెచ్‌ఇవి, ఎలివేట్ మోడళ్లపై ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నట్లు పేర్కొంది. మూడు ఏళ్ల ఉచిత మెయింటెనెన్స్ (30,000 కి.మీ వరకు), క్యాష్ డిస్కౌంట్లు, లాయల్టీ రివార్డులు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, కార్పొరేట్ డీల్స్ ఉన్నాయని.. ఈ ఆఫర్లు ఆగస్టు 31 వరకు అందుబాటులో ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధి కునాల్ బెహ్ల్ తెలిపారు.

## క్రిస్టల్ బవిస్టిన్‌కు 50 ఏళ్లు

**హైదరాబాద్ :** క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ తన ప్రముఖ శిలీంద్రనాశిని బవిస్టిన్ 50 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని ఘనంగా జరుపుకుంటోందని పేర్కొంది. 1975లో ప్రవేశపెట్టిన బవిస్టిన్ అంతర్వాహిక లక్షణాలతో పంటలను ఫంగల్ వ్యాధుల నుంచి రక్షిస్తూ రైతులకు నమ్మకమైన ఉత్పత్తిగా నిలిచిందని తెలిపింది. 2024–25లో 1,000 టన్నుల అమ్మకాలతో, 2026లో 9 శాతం వృద్ధితో 32 వాతం మార్కెట్ వాటా లక్ష్యంగా పెట్టుకున్నామని క్రిస్టల్ ఎండి అంకుర్ అగర్వాల్ పేర్కొన్నారు. రైతులకు స్థిరమైన పరిష్కారాలను అందిస్తోన్నామన్నారు.

## పిటిషనర్‌కు ఫోన్ చేసిన కానిస్టేబుల్‌కు సమన్లు

### నేడు విచారణకు హాజరుకావాలని హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా నాగారంలోని భూదాన్ భూములను తప్పుడు సర్వే నెంబర్‌తో ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు కొనుగోలు చేసిన వ్యవహారంపై విచారణ కమిషన్ వేయాలని పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తిని బెదిరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న మహేశ్వరం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు స్వయంగా హైకోర్టు విచారణకు రావాలని జస్టిస్ కె లక్ష్మణ్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం జరిగే విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. సర్వే నెంబర్ 194లోని సుమారు 10 ఎకరాల భూమి వ్యవహారంపై వి రాములు గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఎలాంటి నోటీసు జారీ చేయకుండానే ఆన్‌లైన్ ల్యాండ్ రికార్డుల్లో (భూభారతి) తన భూమి వివరాలను తొలగించారనే పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది విజయలక్ష్మి సోమవారం అత్యవసర లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

# అసాధారణ కమ్యూనిస్టు అచ్యుతానందన్

- ప్రజలతో మమేకం, వర్గపోరాటాలకు నాయకత్వం
- ఆయన జీవితం అందరికీ ఆదర్శం : బివి రాఘవులు

సంతాప సభలో మాట్లాడుతున్న బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిపిఎం పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అసాధారణ కమ్యూనిస్టు అని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. ఆయన ఏడో తరగతి వరకే చదివినా పార్టీ పొలిట్‌బ్యూరో స్థాయికి ఎదిగారనీ, ముఖ్యమంత్రి పదవిని చేపట్టారని అన్నారు. ప్రజలను చదవడంలో, వారి సమస్యను అర్థం చేసుకోవడంలో, పోరాటాలను నిర్మించడంలో కీలక భూమిక పోషించారని వివరించారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విఎస్ అచ్యుతానందన్ సంస్మరణ సభ సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రాఘవులు సహా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ప్రజల పట్ల, ఉద్యమం పట్ల అకుంఠిత దీక్షతో పనిచేశారని చెప్పారు. కమ్యూనిస్టు సిద్ధాంతం, ఆశయం పట్ల ఆయన జీవితాంతం నిరాశకు గురికాలేదన్నారు. పోరాటం ఆయన జీవితంలో అంతర్భాగంగా మారిందని అన్నారు. ప్రజల్లో మమేకమై పనిచేశారనీ, వర్గ పోరాటాలకు నాయకత్వం వహించారనీ, అందుకే ఆయన మరణించినపుడు అన్ని వర్గాల వారూ నివాళులర్పించేందుకు వచ్చారని గుర్తు చేశారు. కుట్టనాడులో వ్యవసాయ కార్మికులను ఐక్యం చేయడంలో విశేష కృషి చేశారని చెప్పారు. ఆయన సిఎంగా ఉన్నపుడు అధికార వికేంద్రీకరణను ప్రణాళికాబద్ధంగా చేపట్టారని అన్నారు. గ్రామాలను స్వతంత్ర ప్రభుత్వాలుగా మార్చారని వివరించారు. ఇది దేశానికే ఆదర్శమని చెప్పారు. ఫ్రీసాఫ్ట్‌వేర్‌ను అన్ని పాఠశాలల్లో అమలు చేశారన్నారు. కంప్యూటర్ విజ్ఞానం ప్రజలంతా వినియోగించుకుంటున్నారని వివరించారు.

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పోరాటమే చేశారని అన్నారు. డ్రగ్స్ మాఫియా, అవినీతికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ప్రజల కష్టాలను తొందరగా పసిగట్టి అక్కడికి వెళ్లేవారని చెప్పారు. ఏ నిర్ణయమైనా కష్టజీవులకు ఉపయోగమా?, దోపిడీదారులకు ఉపయోగమా?అనే కోణంలో ఆలోచించే వారని అన్నారు. మార్క్సిస్టు దృక్పథంతో ఆలోచించే వారనీ, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని వివరించారు. ఇప్పుడు కమ్యూనిస్టు ఉద్యమం సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. దేశంలో హిందూత్వ రాజ్య స్థాపన కోసం బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నదని విమర్శించారు. ప్రతికూల పరిస్థితులున్నా నిరుత్సాహపడొద్దని కోరారు. అమెరికా అల్లకల్లోలం అవుతుందనే ట్రంప్ బాధపడుతున్నారనీ, అందుకే వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారని విమర్శించారు. నిరాశ వాతావరణాన్ని అధిగమించాలనీ, అచ్యుతానందన్ స్ఫూర్తితో పోరాడాలని కోరారు.

అధ్యక్షత వహించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి మాట్లాడుతూ కేరళలో ఎంతో ప్రజాభిమానం చూరగొన్నారని చెప్పారు. ఆయన జీవితం పోరాట వారసత్వానికి ప్రతీక అని కొనియాడారు. ప్రజల కోసమే పనిచేశారనీ, అందుకే వారి హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. ఆ ఆదర్శాలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శిబు సోరెన్ మృతిపై సిఎం రేవంత్ రెడ్డి సంతాపం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ... గిరిజన సమస్యల పరిష్కారంలోనూ మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సోరెన్ మృతిపై సిఎం సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబుసోరెన్ ఎప్పుడూ మద్దతు తెలిపేవారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన మద్దతుదారుగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. ఎనిమిది సార్లు లోక్‌సభ సభ్యునిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుభూతి తెలిపారు.

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- స్పీకర్ టైమివ్వకపోవడం సరిగాదు : బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. వారిపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించినా స్పీకర్ ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసేందుకు సమయం ఇవ్వాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లారు. కానీ, స్పీకర్ అక్కడకు రాలేదు. కార్యాలయం తలుపులు కూడా తీయలేదు. దీన్ని నిరసిస్తూ వారు అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. "పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయాలి...వీ వాంట్ జస్టిస్.." అంటూ నినాదాలు చేశారు. గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ...పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరేందుకు అసెంబ్లీకి వెళ్తే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుబాటులో లేరని తెలిపారు. ఇంటి వద్దా, మంత్రుల నివాస సముదాయంలోనూ ఆయన లేరని తెలిసిందని చెప్పారు. సమాచారం ఇచ్చినా ఎందుకు అందుబాటులో లేరని ప్రశ్నించారు. స్పీకర్ జాప్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాయడం సరిగాదని, ప్రజలు తిరుగుబాటు చేయకముందే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. తమకు 11 గంటలకు సమయం ఇచ్చి స్పీకర్ రాకపోవడం సబబు కాదనీ, కనీసం స్పీకర్ కార్యాలయం తలుపులు కూడా తెరవలేదని వాపోయారు. సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేస్తేనే భవిష్యత్‌లో ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి వెళ్లేందుకు ఎమ్మెల్యేలు భయపడుతారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద, మర్రి రాజశేఖర్‌రెడ్డి, సంజయ్, సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదు

- ముస్లిములకు అదనంగా పది శాతం రిజర్వేషన్లు కల్పించాలి : కవిత
- ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిసిలకు విద్య, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 72 గంటల నిరాహార దీక్షను ఆమె చేపట్టారు. అంతకు ముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణలో బిసిలకు అన్ని రంగాల్లో న్యాయబద్ధంగా వాటా కావాలని చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచి పోనుందని అన్నారు. "కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు న్యాయం చేయాలి. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకున్న రేవంత్ సర్కార్ బిజెపి మీద నెపం పెట్టి తప్పించుకోవాలని చూస్తోంది. బిసి బిల్లుపై కాషాయ నేతలు లేవనెత్తిన అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా పది శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. వారిని మినహాయించి బిసిలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించాలి" అని కవిత డిమాండ్ చేశారు. ముస్లిముల రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో ప్రత్యేక బిల్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. బిసి రిజర్వేషన్ల అంశం తేలకుండా లోకల్‌బాడీ ఎన్నికలకు వెళ్తే.. ఎలా ఆపాలో తమకు తెలుసని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదని రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు సూచించారు. రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయాలంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బిసి బిడ్డలు ఊరుకోబోరని హెచ్చరించారు. నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన ఆర్ కృష్ణయ్యకు ఈ సందర్భంగా కవిత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి పెద్దఎత్తున జాగృతి శ్రేణులు, కవిత అభిమానులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కవిత దీక్ష విరమించారు. నిరాహార దీక్ష చేసేందుకు సాయంత్రం ఐదు గంటల వరకే అనుమతి ఉండగా, ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో ధర్నా చౌక్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇదే సమయంలో భారీ వర్షం కురవడం, హైకోర్టు ఆదేశాలతో కవిత దీక్షను విరమించారు. కోర్టు తీర్పును గౌరవించి దీక్షను ముగిస్తున్నామని ఆమె ప్రకటించారు. దీక్ష విరమించినా.. మళ్లీ సమాలోచనలు చేసి మరో రూపంలో పోరాటం చేస్తామని వెల్లడించారు.

**దీక్షకు హర్యానా ఎమ్మెల్యే మద్దతు**

నిరాహార దీక్షకు సంఘీభావంగా మాజీ ఉప ప్రధాని దేవీలాల్ మునిమనువడు, హర్యానా ఎమ్మెల్యే అర్జున్ సింగ్ చౌతాలా హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత చేస్తున్న పోరాటాన్ని కొనియాడారు. న్యాయమైన డిమాండ్ కోసం ఆమె పోరాటంలో భాగస్వాములవుతామని ప్రకటించారు. కవిత ఢిల్లీలో పోరాడినా, హైదరాబాద్‌లో పోరాడినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**అది కాంగ్రెస్ కమిషన్..**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిసి ఘోష్ కమిషన్ ... కాంగ్రెస్ కమిషన్ అని కవిత విమర్శించారు. ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో కెసిఆర్ పేరును 36 సార్లు ప్రస్తావించినంత మాత్రాన ఆయన తప్పు చేసినట్టు కాదన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కమిషన్ నివేదిక పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు నిర్మాణాలు జరిగాయని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో అత్యధిక టెండర్లు దక్కించుకున్న మేఘా కృష్ణారెడ్డిని ఎందుకు విచారించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డిజి నర్సింహారావు

## క్యూబా కోసం చేయిచేయి కలుపుదాం

- విరివిగా విరాళాలిద్దాం : డిజి నర్సింహారావు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అమెరికా విధించిన ఆంక్షలతో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన క్యూబా దేశానికి అండగా నిలవాలని, విరివిగా విరాళాలు అందించాలని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా రాష్ట్ర కన్వీనర్ డిజి నర్సింహారావు పిలుపునిచ్చారు. క్యూబాకు విరాళాలు సేకరించే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఒయు ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్స్, నాన్ టీచింగ్, స్కాలర్స్‌ను కలిసి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా డిజి నర్సింహారావు మాట్లాడుతూ అమెరికా విధించిన ఆంక్షల వల్ల క్యూబా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమెరికా నియంతృత్వ ఆంక్షలు కొనసాగుతున్నా నికార్సుగా క్యూబా నిలబడుతున్నదని చెప్పారు. చిన్న దేశమైనా కోటి గొంతుకల శంఖారావమై గర్జిస్తోందన్నారు. ప్రపంచాన్ని శాసించాలని చూస్తున్న అమెరికా వెన్నులో వణుకుపుట్టిస్తోందన్నారు. సామ్రాజ్యవాదం నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలను క్యూబా రక్షిస్తోందన్నారు. అంతేకాదు అలీనోద్యమ నేతగా క్యూబా అధ్యక్షులు కాస్ట్రో ఆనాడు పోషించిన పాత్ర వర్ధమాన దేశాలు మరువలేనిదన్నారు. చరిత్రలో ఇంతవరకు సోషలిస్టు క్యూబా వంటి ఏ దేశం కూడా ఇంతటి ఆంక్షలను ఎదుర్కోలేదని, ఆరున్నర దశాబ్దాలపాటు అమెరికా అమానవీయ ఆంక్షల మధ్య తన ప్రజలను కాపాడుకుంటూ వస్తోందని చెప్పారు.

ప్రపంచంలో కమ్యూనిజాన్ని అంతం చేయాలన్నది అమెరికా లక్ష్యమని, అనేక దేశాల కమ్యూనిస్టు నేతలను హతమార్చి, పార్టీలను దెబ్బతీసినప్పటికీ కూతవేటు దూరంలో ఉన్న క్యూబాలో ఆ పని చేయలేకపోయిందని అన్నారు. అయితే ఆకలి, అనారోగ్యాలతో ఇబ్బంది పెడితే సోషలిజం, కమ్యూనిస్టు భావజాలాన్ని జనం వదులుకుంటారని, నేతల మీద తిరుగుబాటు చేస్తారనే ఆశతో ఇబ్బందులు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ క్యూబా భయపడటం లేదన్నారు. తాజాగా కీలాజిస్టిక్స్ అనే కంపెనీపై అమెరికా విదేశీ ఆస్తుల నియంత్రణ సంస్థ 6,08,825 డాలర్ల జరిమానా విధించిందని తెలిపారు. ఆ కంపెనీ 2022–23లో క్యూబాకు 36 సార్లు మూడు కోట్ల డాలర్ల విలువైన సరుకులు పంపిందన్న కారణంతో ఈ చర్య తీసుకున్నారన్నారు. దీనితోపాటు ఔషధాలు, అవసరమైన సామాగ్రి కూడా క్యూబాకు వెళ్లకుండా అమెరికా అడ్డుకుంటోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా నాయకులు ఆర్‌ఎల్ మూర్తి, అశోక్, మహేందర్, లెనిన్, అజయ్, శ్రీను, ఉదయ్, అంజి, నీకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పొల్యూటైన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

- అక్కడ అధికారులదే హవా... ఇష్టారీతిన ఫైళ్ల మార్పిడి!
- మంత్రికి తెలియకుండానే పలు వ్యవహారాలు
- పిసిబి అధికారుల వైఖరిపై తీవ్ర విమర్శలు
- సిఎం జోక్యం చేసుకోవాలని ఒత్తిడి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పూర్తిగా పొల్యూటయ్యిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖ మంత్రికి చెప్పకుండానే ఫైళ్లను క్లియర్ చేస్తూ ఆమ్యామ్యాలు పుచ్చుకుంటున్నారనే ఆరోపణలూ బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పిసిబి విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని, కర్ణాటకలో మాదిరిగా పిసిబిలో అధికారులతో పాటు ఎమ్మెల్యేలకూ ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ తెరపైకి వస్తోంది.

ప్రభుత్వంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఒక విభాగం. ఆ బోర్డుకు చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారు. బోర్డులో ఏ నిర్ణయం తీసుకోవాలన్న సిఎస్ అనుమతితో పాటు బోర్డులో చర్చ జరగాలి. పర్యావరణ కాలుష్య నివారణకు సంబంధించిన కీలక నిర్ణయాలపై నిర్దిష్ట చర్చ జరగాలి. రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలి. సంబంధిత శాఖ మంత్రికి వాటిని విడమర్చి చెప్పాలి. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు సంబంధించి మంత్రి సూచనలు, సలహాలను తీసుకుని ముందుకెళ్లాలి. కానీ, ఆ శాఖలో ఇదేమీ జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉంటుండటంతో పీసీబీ కార్యక్రమాలపై పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇదే అదనుగా భావించి ఆ శాఖలోని అధికారులు ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాలుష్య నియంత్రణపైనా, పాశమైలారం లాంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా మంత్రి కొండా సురేఖ ఆ శాఖ అధికారులకు పలు సూచనలు చేసినట్టు తెలిసింది. మంత్రి సూచనలను ఇప్పటి వరకూ అమలు చేయలేదనే చర్చ నడుస్తున్నది.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 40 మంది విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఖమ్మం జిల్లా కల్లూరులోని ఎన్‌ఎస్‌పి క్రాస్ రోడ్‌లో ఉన్న గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయ్యి 40 మంది విద్యార్థులు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థినులకు అల్పాహారం కింద కిచిడీ పెట్టడంతో తిన్న గంటనుంచే విద్యార్థులకు ఆయాసం, విరోచనాలు, వాంతులు కావడంతో గమనించిన హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆస్పత్రికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. తహసీల్దార్, ఎంపిడిఓను అప్రమత్తం చేసి విద్యార్థులకు ఏమి కాకుండా సరైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో మొత్తం 90 మంది విద్యార్థులు ఉండగా సుమారు 40 మంది అస్వస్థతకు గురయ్యారు. ఎమ్మెల్యే హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని విద్యార్థులను పరిశీలించారు. ఎమ్మెల్యే.. డాక్టర్ కూడా కావడంతో విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. వైద్యులు నవ్య కాంత్, రమేష్‌తో పాటు ప్రయివేటు వైద్యులు కృష్ణ చైతన్య.. విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. ప్రస్తుతానికి విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే హాస్టల్‌ను సందర్శించారు. అక్కడ వండిన అన్నం, సాంబార్‌ని పరిశీలించారు. సాంబార్ చూసి ఇది సాంబారా.. నీళ్ల చారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజుల నుంచి అన్నంలో పురుగులు వస్తున్నాయని, అన్నం మెత్తగా.. గుజ్జుగా ఉంటుందని.. తక్కువ మందికే వంట చేస్తున్నారని, ఇదేమిటి అని అడిగితే ఇంటిదగ్గర ఇంతకంటే మీరు బాగా తింటారా.. ఎక్కువ మాట్లాడితే ఇంటికి పంపించేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. లీటర్ పాలతో సేమియా తయారు చేసి 80 మందికి పెడుతున్నారని, హాస్టల్ పరిశుభ్రతగా లేదంటూ ఎమ్మెల్యేకి వివరించారు. దాంతో ఆమె వార్డెన్, వర్కర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయి విచారణ జరిపి దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆకాశ్ ఎడ్యుకేషనల్ ఆంథే 2025 ప్రారంభం

**హైదరాబాద్ :** ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఇఎస్ఎల్) 16 ఏళ్ల వార్షికోత్సవం జరుపుకుంటూ ఆంథే 2025ను ప్రారంభించినట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం హైదరాబాద్‌లో ఆ సంస్థ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఇందులో భాగంగా 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు నీట్, జెఇఇ, స్టేట్ సిఇటి, ఒలింపియాడ్‌ల కోసం శిక్షణ అందించే ఈ పరీక్షలో రూ.250 కోట్ల స్కాలర్‌షిప్‌లు, 2.5 కోట్ల నగదు బహుమతులను అందిస్తున్నట్లు పేర్కొంది. ఇన్విక్టస్ స్కాలర్‌షిప్ పరీక్ష జెఇఇ అడ్వాన్స్‌డ్ కోసం 8 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఆగస్టు 24, 31, సెప్టెంబర్ 7 తేదీలలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నామని ఎఇఎస్–ఎల్ సిఇఒ దీపక్ మెహ్రోత్రా తెలిపారు.

## శ్రీచైతన్య హెడ్ ఆఫీసులో ఇఎస్ఐసి ఆరోగ్య క్యాంప్

ప్రజాశక్తి - హైదరాబాద్

నగరంలోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీ నందు గల శ్రీ చైతన్య విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఇఎస్ఐసి ఆరోగ్య క్యాంప్‌ను ఏర్పాటు చేసింది. దీనిని ఇఎస్ఐసి మెడికల్ కాలేజ్ డీన్ డాక్టర్ సురేష్ కుమార్ చవాన్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం రాధిక సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీచైతన్య యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. తమ సంస్థలో పని చేస్తూ నెలసరి ఇఎస్ఐ చందా చెల్లింపు చేయు కార్మికులకు, వారి పైన ఆధారపడిన కుటుంబ సభ్యులకు మధుమేహం, రక్తపోటు, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు చేయడంతో పాటుగా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగు మందులను కూడా అందజేయడం జరిగిందని పేర్కొంది.

## టిఎన్‌జిఒ రంగారెడ్డి జిల్లాకు అడ్‌హక్ కమిటీ

- కన్వీనర్‌గా ఎస్ఎం హుస్సేని ముజీబ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు (టిఎన్‌జిఒ) సంఘం రంగారెడ్డి జిల్లాకు అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేని ముజీబ్, కోకన్వీనర్‌గా అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సభ్యులుగా కోశాధికారి ముత్యాల సత్యనారాయణగౌడ్, పి ఈశ్వర్, వి యశ్వంత్, ఆర్ రంగయ్య, ఎం శ్రీనివాసరావు, ఎ మహేందర్, బి మాధవ్‌గౌడ్, మహమ్మద్ అజ్మత్‌అలీ, కె వాణిలున్నారు. టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె లక్ష్మణ్ గతనెలలో ఉద్యోగ విరమణ పొందిన విషయం తెలిసిందే. కార్యదర్శి గెజిటెడ్ అధికారిగా పదోన్నతి పొందారు. ఆ జిల్లా కార్యవర్గ కాలపరిమితి జూన్‌లోనే ముగిసింది. దీంతో రంగారెడ్డి జిల్లాకు అడ్‌హక్ కమిటీ ఏర్పాటు చేస్తూ టిఎన్‌జిఒ అధ్యక్షులు మారం జగదీశ్వర్ సోమవారం ఉత్తర్వులిచ్చారు. ముజీబ్ అధ్యక్షతన అడ్‌హక్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ అడ్‌హక్ కమిటీ ఏర్పాటుకు గల కారణాలను వివరించారు. ఈ కమిటీలోని సభ్యులందరూ ఆర్నెళ్లలోపు వివిధ యూనిట్లను కలిసి సభ్యత్వాన్ని నమోదు చేయాలని కోరారు. యూనిట్ల వారీగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. ఆ తర్వాత జిల్లా కమిటీకి ఎన్నికల కోసం చర్యలు తీసుకోవాలని వివరించారు. ఉద్యోగుల హక్కుల కోసం పనిచేయాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పారు. ముజీబ్ మాట్లాడుతూ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు కోసం అన్ని చర్యలూ తీసుకుంటామన్నారు. సభ్యత్వ నమోదుతోపాటు కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తామని అన్నారు. రంగారెడ్డి జిల్లా ఉద్యోగులకు రావాల్సిన 24 శాతం హెచ్‌ఆర్‌ఏను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఒ హైదరాబాద్ నగర అధ్యక్షులు కె శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కవితకు ఎదురుదెబ్బ

- నిరశన దీక్ష పొడిగింపునకు హైకోర్టు నిరాకరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వెనుకబడిన తరగతుల (బిసి)కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాకురాలు కల్వకుంట్ల కవితకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద సోమవారం కవిత ప్రారంభించిన దీక్షకు పోలీసులు 72 గంటలపాటు కొనసాగించేందుకు అనుమతి ఇవ్వలేదంటూ తెలంగాణ జాగృతి లీగల్ సెల్ అధ్యక్షుడు అప్పల నరేందర్ యాదవ్ అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ సోమవారం విచారణ చేపట్టారు. పోలీసుల వాదనలు వినకుండా ఏవిధమైన ఉత్తర్వులను జారీ చేయబోమని తేల్చి చెప్పారు. నిరాహార దీక్ష 72 గంటలపాటు నిర్వహించేందుకు అనుమతి కోరితే పోలీసులు సోమవారం సాయంత్రం వరకే అనుమతి ఇచ్చారని పిటిషనర్ న్యాయవాది ముక్రమ్ అలీ చెప్పారు. దీక్షను 72 గంటల పాటు కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను ఆదేశించాలని కోరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిసి రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ఆమె 72 గంటలపాటు నిరాహార దీక్షను ప్రారంభించారని, నిరశన శాంతియుతంగా జరుగుతోందన్నారు సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 200 మందితో నిరాహారదీక్షకు సెంట్రల్ జోన్ పోలీస్ కమిషనర్ అనుమతి ఇచ్చారని వివరించారు అయితే పిటిషనర్ 72 గంటల అనుమతి కోరారని చెప్పారు. నిరాహార దీక్షకు అనుమతిని 72 గంటలకు పొడిగిస్తూ పోలీసులను ఆదేశించాలన్నారు. ఈ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. పోలీసుల వాదన తెలుసుకునే వరకు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయబోనని తేల్చి చెప్పింది. అయితే, పిటిషనర్ చేస్తున్న నిరాహారదీక్ష కంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో పోస్ట్ చేయకుండా నిరోధిస్తూ పోలీసులు విధించిన షరతు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పోలీసుల అనుమతి ఉత్తర్వుల్లోని 17వ షరతును సస్పెండ్ చేస్తున్నట్టు వెల్లడించింది. పోలీసులకు నోటీసులు జారీ చేసింది.